# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.11.2024.

## దొంగతనం కేసులో నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెంబర్:25/2024 u/s,379 ఐ.పి.సి కేసులో నిందితులు గుంటూరు జిల్లాకు చెందిన షేక్ ఆసిఫ్ (20 సం.), జాస్తి వెంకట సాయి @సాయి (23 సం.),మరియు ప్రకాశం జిల్లాకు చెందిన మైదకూరి ఆసిఫ్ (21 సం.), లపై నేరం ఋజువైనందున ది:07.11.2024వ తేదీన ఒకటవ అడిషనల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జ్ సయ్యద్ జియావుద్దిన్ గారు నిందితులు ఒకొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ మొగలరాజపురంకు చెందిన వ్యక్తి విజయవాడ సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని ఒక డిజిటల్ స్టూడియో నందు నందు పనిచేస్తున్నట్లు, ప్రతి రోజూ లాగా ది.03.02.2024 తేదిన రాత్రి 10.00 గంటల సమయంలో షాప్ ముందు తన మోటార్ సైకిల్ ను పార్క్ చేసి వెళ్లి మరుసటి రోజు వచ్చేసరికి తన బండిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యారావు పేట పోలీస్ వారు కేసు నమోదు చేసి అనుమానితులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.09.02.2024 తేదిన గుంటూరులో దొంగతనం కేసులో అరెస్ట్ అయిన వీరిని పి.టి.వారెంట్ పై ది.26.03.2024 తేదిన తీసుకువచ్చి కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది.

విచారణ అనంతరం, గుంటూరు జిల్లాకు చెందిన షేక్ ఆసిఫ్ (20 సం.), జాస్తి వెంకట సాయి @సాయి (23 సం.),మరియు ప్రకాశం జిల్లాకు చెందిన మైదాకూరి ఆసిఫ్ (21 సం.), లపైనేరం ఋజువైనందున ది.07.11.2024 వ తేదీన ఒకటవ అడిషనల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జ్ సైయద్ జియాద్దున్ గారు నిందితులు ఒకొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గంగాధర్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వర రావు గారు, అప్పటి సూరరావు పేట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. శ్రీ సుమన్ గార్ల పర్యవేక్షణలో 05 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.

* * *